ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 11-11-2025 సంపుటి : 1 సంచిక :145 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి:

## యోగి ఆదిత్యనాథ్



ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. 2లో

## జీపీఎస్ స్పూఫింగ్ అనుమానాలు.. రంగంలోకి అజిత్ డోభాల్ ఆఫీస్!




ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా గతవారం 800 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. 2లో

## అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి: ప్రధాని మోదీ



2లో

# ఢిల్లీ ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు..

## 8 మంది మృతి



ఢిల్లీ: ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ఢిల్లీ నగర పోలీస్ కమిషనర్ కీలక వివరాలను వెల్లడించారు. సాయంత్రం 6.52గంటల సమయంలో ఈ పేలుడు జరిగినట్లు వెల్లడించారు. ఎర్రకోట సమీపంలో నిదానంగా వచ్చి రెడ్‌లైట్ వద్ద కారు ఆగిందని, ఆగి ఆగుతుండగానే ఒక్కసారిగా పేలుడు జరిగిందని వివరించారు. ఈ పేలుడు ధాటికి సమీపంలోని వాహనాలు ధ్వంసమయ్యాయన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు సీపీ చెప్పారు.

**మృతులకు ప్రధాని సంతాపం.. ఘటనపై ఆరా**

ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ ఘటనలో మృతులకు సంతాపం తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారనీ.. హోంమంత్రి అమిత్ షా, ఇతర అధికారులతో పరిస్థితిని తాను సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.


మరోవైపు, పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు.

**అత్యంత హృదయ విదారకం.. రాహుల్ ట్వీట్**

కారు పేలుడు ఘటన అత్యంత హృదయ విదారమైనదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ఘటనను తనను తీవ్ర ఆందోళన గురిచేసిందన్నారు. ఈ ఘటనలో చాలా మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్న వార్తలు తీవ్ర బాధాకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత











అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలోజన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది.ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోక్‌నాయక్ పురస్కారాన్ని అందుకున్నారు.

పేజి 2లో

హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అందెశ్రీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం స్థానిక జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు.


## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్:



శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దాలనేది తన ఆకాంక్ష అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 2లో

# ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం..





అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీ.. మూడున్నర గంటలపాటు సాగింది. సుమారు 70 అజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు, సంస్థలకు భూముల కేటాయింపుపై సీఆర్డీఏ తీసుకున్న నిర్ణయాలు, వివిధ పరిశ్రమల ఏర్పాటులో భూ కేటాయింపునకు రాయితీలు, రెవెన్యూ శాఖలో పోస్టుల భర్తీ తదితర కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

అజెండాపై చర్చించిన తర్వాత వివిధ అంశాలపై మంత్రులతో సీఎం మాట్లాడారు. మొంథా తుపాను సమయంలో ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు తక్షణసాయం అందేలా చేశారని అభినందించారు. అధికారులతో సమన్వయంతోనే సహాయక చర్యలు వేగంగా అందాయని చెప్పారు. ఆర్టీజీఎస్ నుంచి నిరంతర పర్యవేక్షణతో ప్రాణ, ఆస్తినష్టం తగ్గించగలిగామన్నారు. సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలే వస్తాయని చెప్పారు. అందరూ కలిసి ఎలా కష్టపడి పనిచేశారో స్వయంగా చూశానంటూ మంత్రులను సీఎం అభినందించారు.

పేదలందరికీ ఇళ్ల విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. నివాస స్థలం లేనివారి జాబితా రూపొందించి అందరికీ దక్కేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదన్నారు. త్వరతగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని చెప్పారు.

**పలు కీలక అంశాలకు ఆమోదం**

## విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

- 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం ▶2
- 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

- క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం
- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి ▶2

## మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ

- కేబినేట్‌లో అభినందించిన సిఎం చంద్రబాబు ▶2



## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు: అయ్యన్న పాత్రుడు



అనపర్తి రూరల్: గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అప్పట్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ్యన్న సోమవారం పాల్గొన్నారు. పేజి 2లో

## విశాఖ సదస్సులో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: నారా లోకేశ్



2లో

# సంపాదకీయం

## అనువాదంతోపాటు అదనపు శ్రమా ఉంటుంది!

ముస్లిం బాల్య జీవిత అనుభవాలతో నెల్లూరు మాండలికంలో మహమ్మద్ ఖదీర్‌బాబు రాసిన పుస్తకాలు 'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు'ను అనువాదకురాలు డి.వి. శుభశ్రీ ఇంగ్లీష్ లోకి అనువదించారు. ఈ అనువాదాలను 'స్పీకింగ్ టైగర్' ప్రచురణ సంస్థ 'దట్స్ ఏ ఫైర్ ఆంట్ రైట్ దేర్' పేరుతో ఇటీవల విడుదల చేసింది. ఈ సందర్భంగా అనువాదకురాలితో 'వివిధ' సంభాషణ.

'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు' పుస్తకాలనే అనువాదానికి ఎందుకు ఎంచుకున్నారు?

నిజం చెప్పాలంటే పదేళ్ళ కిందట ఈ పుస్తకాలని చదివినప్పుడు అందరి లాగే ఇవి అనువాదానికి లొంగవని ఊరుకున్నాను. ఆపై ఖదీర్ బాబు గారు రాసినవే 'మెట్రో కథలు'లో కొన్నింటిని అనువదించాను. అయితే కాలక్రమేణా అనువాద ప్రక్రియపై నా అవగాహన పెరిగింది. అనేక భాషల అనువాదాలు చదవటంతోపాటు, ట్రాన్స్‌లేషన్‌లో పీజీ డిప్లొమా చేసాను. ఆ తర్వాత నాకు అనిపించింది ఏమిటంటే%-% అనువాదంలో భాషాపరంగాను, ఇతరత్రాను ఎన్నో అంశాలు కోల్పోయినప్పటికీ, ఒక పుస్తకం అనువాదం కావటం వల్ల ఎంతో మేలు కూడా జరుగుతుంది. ఇంగ్లిష్, రష్యన్, బెంగాలీ భాషల నుంచి తెలుగులోకి అనువదించడం కుదరని పని అనుకుని ఉంటే తెలుగువారు ఎంతో కోల్పోయేవారు. 'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు' వంటి పుస్తకాలు ఇంగ్లీష్‌లోకి వెళ్ళడం ద్వారా తెలుగేతరులకు మన సాహిత్యం, సంస్కృతి, భాష రుచి తెలిసే అవకాశం ఉంది. ఈ కథల్లో రచయిత మనల్ని నవ్విస్తూనే ప్రస్తావించిన అనేక విషయాలు సమాజాన్ని ఆలోచింపచేసే విధంగా ఉంటాయి.

బాల్య అనుభవాలతో ప్రాంతీయ మాండలికంలో రాసిన ఈ కథలను ఇంగ్లీష్‌లోకి అనువదించటం ఎలాంటి అనుభవం?

ఈ కథలు అనువదించడం సాహసమే. వీటిలో అనువాదానికి లొంగని మూడు అంశాలున్నాయి: నెల్లూరు మాండలికం, ముస్లిం తెలుగు సంస్కృతి కలగలిసి ఉండటం, అంతర్లీనంగా సాగే హాస్యం. ఈ మూడింటిని ఇంగ్లీష్ లోకి మార్చటం పెనుసవాలు. దీన్ని అధిగమించడానికి మూస పద్ధతిలో మాటకి మాట, పదానికి పదం అన్నట్టు కాకుండా, కొత్త ఆలోచనలు చేయాల్సి వచ్చింది. ముఖ్యంగా, ఇంగ్లీష్‌లో కూడా మన దేశీయ పరిమళం ఉట్టిపడే విధంగా అనువదించాలని నిర్ణయించుకున్నాను. వీలైనంతవరకు అవసరమైనచోట తెలుగు, ఉర్దూ పదాలను కొద్దిపాటి వివరణతో అలాగే ఉంచేసాను. Formal, written English లోకి కాకుండా, Spoken Indian English లోకి తర్జుమా చేసాను.

మీ అనువాదంతో ప్రచురణ సంస్థలని ఎలా అప్రోచ్ అయ్యారు? ఈ క్రమంలో ఎదురైన అనుభవాలు ఏమిటి?

అనువాదాలకి గుర్తింపు, మార్కెట్ పెరుగుతున్నప్పటికీ, అనువాదాలను ప్రచురణ దాకా తీసుకు వెళ్ళటం ప్రయాసతో కూడుకున్న పనే. నేను ఐదారేళ్ళకు పైగా అనేక ప్రచురణ సంస్థల తలుపు తట్టాను కానీ పెద్దగా లాభం లేకపోయింది. అడపాదడపా ఆన్‌లైన్ మ్యాగజైన్లలో కథలు ప్రచురించాను. అనువాదకులు కేవలం అనువాదం

## ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో ఆరోగ్య, పరిశుభ్రతపై అవగాహన

**వి.ఎస్.యూ జాతీయ సేవా పథకం**
**ఎర్రగుంటలో ప్రత్యేక శిబిరం**
**హ్యాండ్‌వాష్‌పై డెమో ప్రదర్శన**
**రేపు ఉచిత వైద్య శిబిరం**
**వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ అభినందన**





విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీ.ఎస్.యూ) జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) యూనిట్ -4 ఆధ్వర్యంలో ఎర్రగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం మూడవ రోజు పూర్తి చేసుకుంది. మూడవ రోజు శిబిరంలో భాగంగా, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఎర్రగుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహార పదార్థాలు, వాటి ఆరోగ్య ప్రయోజనాలపై పప్పు దినుసుల ద్వారా డెమో రూపంలో తెలిపారు.

అనంతరం మధ్యాహ్నం, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యు.హెచ్.ఓ) మార్గదర్శకాలను అనుసరించి హ్యాండ్‌వాష్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, చేతులను ఎలాంటి పద్ధతిలో శుభ్రంగా కడుక్కోవాలో డెమో రూపంలో చూపించారు. విద్యార్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్‌ను బలోపేతం చేసే ఆటలను కూడా నిర్వహించారు.

ప్రత్యేక శిబిరంలో భాగంగా రేపు (నవంబర్ 11) జరగబోవు ఉచిత వైద్య శిబిరాన్ని ఎర్రగుంట గ్రామ ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తెలిపారు. రెండో రోజు శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వల్లపు మునిస్వామి సందర్శించి, ఇక్కడ చేస్తున్న కార్యక్రమాలను చూసి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను అభినందించారు.

ఈ ప్రత్యేక శిబిరానికి సమన్వయకర్తగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. వెంకటసుబ్బారెడ్డి వ్యవహరించారు. ఈ శిబిరంలో కెమిస్ట్రీ విభాగం, ఎం.బీ.ఏ విభాగం, టూరిజం విభాగం, సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్:

మొదటి పేజీ తరువాయి

సికింద్రాబాద్: శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దాలనేది తన ఆకాంక్ష అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు." రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

మొదటి పేజీ తరువాయి

విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది.ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20-30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ కేబినేట్‌లో అభినందించిన సిఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

మొంథా తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసినందుకు మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం సందర్భంగా వారిని అభినందించారు. ప్రతీ మంత్రి స్వయంగా ప్రాంతాల్లో ఉండి ప్రజలకు వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు టీం స్పిరిట్‌తో పనిచేయడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను సమయంలో అందరూ ఎలా కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా గమనించినట్టు వెల్లడించారు.


## అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అందెశ్రీ మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచంలో తీరని లోటు అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ప్రధాని పోస్టు పెట్టారు."అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఆయన.. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే, ప్రజల సాంఘిక హృదయ స్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉంది. సామాజిక స్పృహను.. సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన ఆయన విధానం అద్వితీయం. అందెశ్రీ కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"అని మోదీ పేర్కొన్నారు.

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు:

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. "కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర?త్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. నా ఎదుట అసెంబ్లీలో 'అధ్యక్షా' అని సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

### విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి:

## యోగి ఆదిత్యనాథ్

మొదటి పేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడం వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటినుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడతాయన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. శుక్రవారం దిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని.. భవిష్యత్తుకు సరికొత్త భరోసానిస్తుందని పేర్కొన్నారు.

## జీపీఎస్ స్పూఫింగ్ అనుమానాలు.. రంగంలోకి అజిత్ డోభాల్ ఆఫీస్!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా గతవారం 800 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దానికి రెండురోజుల ముందు జీపీఎస్ స్పూఫింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించింది .

దిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. ఇక్కడ నుంచి నిత్యం దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ డేటాకు అనుసంధానంగా ఉండే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్ల విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికిముందు తమకు తప్పుడు నావిగేషన్ డేటా అందినట్లు కొందరు పైలట్లు వెల్లడించినట్లు తెలుస్తోంది. అది కూడా దేశ రాజధానికి 60 నాటికల్ మైళ్ల వ్యాసార్థంలో ఇలాంటి పరిస్థితి తలెత్తినట్లు పేర్కొన్నారు. ఇక ఎన్ఎస్ఏ కార్యాలయంలోని నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ .. జాతీయ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ అంశాలను సమన్వయపరుస్తుంది .

**షాంఘై-దిల్లీ విమాన సర్వీసు ప్రారంభం**

ప్రస్తుతం ఎన్‌సీఎస్‌సీకి నవీన్ కుమార్ సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ స్పూఫింగ్ జరిగిఉంటే.. ప్రస్తుత దర్యాప్తు ద్వారా దానికి గల కారణం, దానికి ఎంతవరకు అవకాశం ఉందనే అంశాలను పరిశీలించనున్నారు. అలాగే ఇటీవలి విమానాల అంతరాయం వెనక సాంకేతిక సమస్య, సైబర్ దాడి, అంతర్జాతీయ జోక్యం వంటి కారణాలు ఏమైనా ఉన్నాయా..? అని దర్యాప్తు చేయనున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ , ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ దర్యాప్తులో భాగమయ్యాయి.

**జీపీఎస్ స్పూఫింగ్ అంటే..?**

నావిగేషన్ వ్యవస్థను ప్రభావితం చేసి నకిలీ జీపీఎస్ ద్వారా విమానాలను దారి మళ్లించే ప్రక్రియను జీపీఎస్ సిగ్నల్ స్పూఫింగ్ గా వ్యవహరిస్తారు. నిజమైన శాటిలైట్ సిగ్నల్స్‌ను అడ్డుకొని ఆ స్థానంలో నకిలీ సంకేతాలను పంపి జీపీఎస్ రిసీవర్‌ను తప్పుదోవ పట్టిస్తాయి. ఫలితంగా.. ప్రస్తుతమున్న ప్రదేశం, సమయాన్ని తప్పుగా చూపించేలా చేస్తాయి. పౌర విమానాలే లక్ష్యంగా అంతర్జాతీయ రూట్‌లలో ఈ తరహాలో జరిగిన సైబర్ దాడులు తరచూ వెలుగుచూస్తున్నాయి.

## ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సంగీత దర్శకుడు కీరవాణితో అందెశ్రీ (పాతచిత్రం)

తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలింది: తెలంగాణ సీఎం రేవంత్

అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు.

**అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది: ఏపీ సీఎం చంద్రబాబు**

అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**స్పీకర్, మంత్రుల సంతాపం**

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేసీఆర్, కేటీఆర్**

అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు.

**పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు**

అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## విశాఖ సదస్సులో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: తొలిసారి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలకు మంచిచెడులు తెలియడం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ (%ఙ్మీథీఖ రాశీనివంష్త్ర%) అన్నారు. అవగాహనా రాహిత్యం, అనుభవలేమితో సమన్వయం ఉండట్లేదని వ్యాఖ్యానించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పలువురు మంత్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు సీనియర్ ఎమ్మెల్యేలు, నేతలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? ఎలాంటి సమస్యలను అధిగమించి ఈ స్థాయికి వచ్చారనే విషయాలపై కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన అవసరమని చెప్పారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు వరుస విజయాలు కొనసాగించాలంటే లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు.

ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సును కలిసికట్టుగా విజయవంతం చేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి మంత్రీ తమ శాఖల పరిధి ఒప్పందాలకు సంబంధించి బాధ్యతతో వ్యవహరిద్దామని చెప్పారు. మంగళవారం నిర్వహించే ఎంఎస్ఎంఈ పార్కుల కార్యక్రమంలో మంత్రులంతా విధిగా పాల్గొనాలని సూచించారు. తమ జిల్లాల పరిధిలో సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని లోకేశ్ సూచించారు. 20లక్షల ఉద్యోగాల కల్పన హామీని త్వరగా నెరవేరుద్దామన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కృషికి ఫలితం ఐదు మున్సిపల్ పాఠశాలలు తిరిగి అప్‌గ్రేడ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృషి ఫలంగా, గత ప్రభుత్వంలో డీగ్రేడ్ చేయబడ్డ ఐదు మున్సిపల్ పాఠశాలలు తిరిగి అప్‌గ్రేడ్ కానున్నాయి. విద్యాశాఖ అధికారులు దీనిపై ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. హర హర బావి, ముత్యాలమ్మ గుడి వీధి, కైలాసగిరి కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, బీపీ అగ్రహారం పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. పక్కా భవన సదుపాయాలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వీటిని అప్పర్ ప్రైమరీ నుంచి ప్రైమరీగా మార్చి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన విషయం తెలిసిందే. తల్లిదండ్రుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా విద్యా అధికారుల దృష్టికి అంశాన్ని తీసుకెళ్లడంతో, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ పాఠశాలలు యూపీ స్కూళ్లుగా మారనున్నాయి. ఈ నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభం ౹ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధి దిశగా మరొక ముఖ్యమైన అడుగు పడింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా నీరు నిలిచిపోవడం, కాలువలు మూసుకుపోవడం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాజెక్ట్ వీధి నివాసితుల అభ్యర్థన మేరకు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలను వినిపించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషిత రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈరోజు కాలువల విస్తరణ మరియు శుభ్రపరిచే పనులు ప్రారంభమయ్యాయి. ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ఈ కార్యక్రమం పట్టణ ప్రజల్లో సంతృప్తి నింపింది. పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అర్ముగం, కే.వి. ప్రతాప్, సునీల్, మేస్త్రి హరి, షికారి కుమార్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ధర్మకర్తల మండలి సమావేశం

**శ్రీకాళహస్తి, నవంబర్ 10, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా ధర్మకర్తల మండలి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి, సామాన్య భక్తులకు దర్శన భాగ్యం సులభంగా అందించడంపై విస్తృతంగా చర్చించారు.ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, సభ్యులు, ఆలయ ఈఓ మరియు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా ప్రత్యేకంగా హాజరై దేవస్థానం భవిష్యత్ అభివృద్ధి దిశగా సూచనలు చేశారు.ఆలయ ప్రాంగణ విస్తరణ, సదుపాయాల మెరుగుదల, దర్శన వ్యవస్థ సాంకేతికత ఆధారంగా అమలు చేయడం, పార్కింగ్, అన్నదాన సదుపాయాల విస్తరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.సామాన్య ప్రజలకు సౌకర్యవంతమైన దర్శనం, విశ్రాంతి సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బోర్డు నిర్ణయించింది.

## సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

**– జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి గాయత్రి వార్తలు :**

సైబర్ మోసాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాల రూపంలో సహకరిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు.ఇటీవల వ్యాపార పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం జరిగిన ఘటనలో, పోలీసులు సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి కీలక వివరాలను వెలికితీశారు. బాధితుడు 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి, ఎన్సీఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో, ఆ మొత్తము అనేక బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లకు చేరినట్లు విచారణలో తేలింది. ఆ తర్వాత ఆ డబ్బు క్రిప్టో కరెన్సీ రూపంలో మారి విదేశీ నేరగాళ్లకు చేరినట్లు గుర్తించబడిందని ఎస్పీ తెలిపారు. "తమ బ్యాంకు ఖాతాలను ఇతరుల లావాదేవీల కోసం ఉపయోగించేందుకు ఇవ్వడం, అవగాహన లేకపోయినా, నేరానికి సహకరించినట్లే పరిగణించబడుతుంది. ఇలాంటి చర్యలు కఠిన చట్టపరమైన పరిణామాలకు దారితీస్తాయి."అలాగే, బ్యాంకు ఖాతాదారులు అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.సైబర్ నేరాలను



అరికట్టేందుకు ప్రజల సహకారం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అప్రమత్తతతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సైబర్ మోసం జరిగిన వెంటనే: 1930 హెల్ప్‌లైన్‌కి కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయొచ్చని తెలిపారు.

## కొండపి మండలం నెన్నూరుపాడులో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామం

**– యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు**

**– మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**కొండేపి : గాయత్రి వార్తలు :**

కొండపి మండలం నెన్నూరుపాడులో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.....రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు కనిగిరి పర్యటనలో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఎం.ఎస్. ఎం. ఈ పార్కులకు వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో రూ. 7 కోట్ల పెట్టుబడులతో ఎం.ఎస్.ఎం.ఈ పార్కుకి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎం.ఎస్.ఈ పార్క్ ద్వారా కొండపి నియోజకవర్గంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎం. ఎస్. ఎం. ఈ పార్క్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి కొండపి నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో భాగంగా ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**గాయత్రి వార్తలు : నందిగామ**

జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి ఎదురుగా పట్టణానికి చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు ఈ ప్లాంట్‌ను భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం లో భాగంగా ఏర్పాటు చేయడం విశేషం ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేగవంతంగా అమలు చేస్తున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌరశక్తి అనేది ఎప్పటికీ తరగని సహజ వనరు ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు సౌర విద్యుత్ ఉత్పత్తి సమయంలో హానికరమైన వాయువులు లేదా నీటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడం వలన వాతావరణ మార్పులను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని వివరించారు ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చు స్థానిక వనరుల వినియోగం ద్వారా దేశ శక్తి భద్రత బలపడుతుంద అని తెలిపారు అలాగే నెట్ మీటరింగ్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా ప్రజలు తాము ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చని సోలార్ వ్యవస్థలకు నిర్వహణ ఖర్చులు



తక్కువగా ఉంటాయని చెప్పారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో భారత్ పునరుత్పాదక శక్తి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది అదే దారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సౌరశక్తి వినియోగంలో ఆదర్శంగా నిలుస్తోంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు భవిష్యత్తులో సాంప్రదాయ ఇంధన వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో సౌరశక్తి ఒక శాశ్వత సమర్థవంతమైన మరియు పర్యావరణహిత పరిష్కారంగా నిలుస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్ శ్రీరాం చిన్నబాబు నూకల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తిలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం

**శ్రీకాళహస్తి, నవంబర్ 10 (గాయత్రి వార్తలు): రిపోర్టర్ :రంజిత్**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శ్రీకాళహస్తిలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రధాన పాత్రలో పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ సంతకాల సేకరణ యాత్ర పట్టణంలోని 9వ, 15వ, 16వ, 17వ వార్డుల గుండా సాగింది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతకాలతో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు అన్నారు "వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించేందుకు వాలంటీర్



వ్యవస్థను తీసుకువచ్చింది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను దెబ్బతీస్తూ ప్రజలను తిరిగి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి నెట్టేసింది. విద్య, వైద్యాన్ని వ్యాపారం చేసుకుంటూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం పేదలకు అన్యాయమని" అలాగే, %ూూా% విధానం (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) రద్దు చేయాలంటూ కోటి సంతకాల సేకరణ కొనసాగుతున్నదని, ఈ సంతకాలను గవర్నర్‌కు సమర్పించి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు "%ూూా% విధానాన్ని రద్దు చేసేంత వరకు పార్టీలు, వర్గాలు తేడా లేకుండా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు.అదే సందర్భంగా నవంబర్ 12న శ్రీకాళహస్తిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీకి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు విస్తృతంగా హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, కోగిలి సుబ్రహ్మణ్యం, కోళ్లూరు హరినాయుడు, పసల కృష్ణయ్య, మున్నా రాయల్, జూమ్లేషా, జిలాని, బాలిశెట్టి శేఖర్, డాక్టర్ శంకర్, శివకుమార్ యాదవ్, మహబూబ్ బాషా, ఆరిఫ్, సాదిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలను పరిష్కరించాలి

**- జాయింట్ కలెక్టర్ జాహ్నవి**



(గాయత్రి వార్తలు): ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాల జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జజాయింట్ కలెక్టర్, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా గృహనిర్మాణం పధక సంచాలకులు శ్రీనివాస్ లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, పి జి ఆర్ ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సోమవారం పి.జి.అర్.ఎస్. లో 239 అర్జీలు స్వీకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే ,భూ రికార్డుల భద్రత సహాయ సంచాలకులు గోపాల రాజా, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా పధక సంచాలకులు, శచిదేవి, కె సరోజినీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్జునగిరి లో ఉచిత వైద్య శిబిరం




(గాయత్రి వార్తలు): ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో చీడికాడ మండలం అర్జునగిరి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెదగోగాడ పీ.హెచ్. సి వైద్యాధికారిణి డాక్టర్ కె . ఉష చైతన్య పాల్గొని 98 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు 42 చెయ్యిడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్ .ఐ.వి. సుఖ వ్యాధులు మరియు టీబీ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి స్థితి తెలుసుకొనుటకు రక్త పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించారు. వైద్యాధికారిని చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు పైన గ్రామస్తులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. బి. సి స్వామి ఏ.ఎన్.ఎం ఏ . మౌనిక రత్నం ఆశ పీ . రూప దేవి వై. మంగ. అంగన్వాడీ వర్కర్. కె భవాని కార్యకర్తలు క్లస్టర్ లింక్ వర్కర్స్ పి ఉద్దిప, కె. రేవతి, పీ సూర్యానూకమ్మ పాల్గొన్నారు.

# గిరిజనులకు తెలియకుండా నల్లరాయి క్వారీ అనుమతులు

(గాయత్రి వార్తలు): మైనింగ్ మాఫియా అమాయక ఆదివాసులను డబ్బులు ఎరవేసి అభం శుభం తెలియని అమాయక గిరిజనుల పేరిట మన్యంలో నల్లరాయి క్వారీలు బినామీ పేర్లతో తవ్వకాలు కొనసాగిస్తున్నాయనే ఆరోపణలో అధికంగా వినిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలంలోని సింగర్భ పంచాయతీ జి నిట్టపుట్టు, ఈదులబయలు గ్రామాల సమీపంలో గత కొన్నెల క్రితం నుండి నిర్వహిస్తున్న నల్ల రాయి క్వారీ తవ్వకాలకు సంబంధించి వార్త కథనాలతో తవ్వేకొద్ది అనేక అక్రమాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి.నల్ల రాయి క్వారీ బినామీ నిర్వాహకుడు ఆమ్మిని బమ్మిని చేస్తూ అడ్డదారుల్లో ప్రభుత్వనికి కళ్లుగప్పి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానానికి గండి కొట్టి అడ్డ దారిలో సొమ్ము చేసుకునే పరిస్థితికి తెరలేపారనే విమర్శలు లేకపోలేదు.మైనింగ్ మాఫియా. గతంలో మంజూరైన క్వారీ విషయంలో రాజకీయ నాయకులకు నిర్వాహకులకు మధ్య ముడుపులు అంది పుచ్చు కోవడంలో వర్గ పోరు అయి అదికాస్తా కారు చిచ్చు గా మారి అప్పటి ఉమ్మడి విశాఖ జిల్లా అనకాపల్లిలో మైనింగ్ అధికార్లకు తెలియడంతో స్పందిస్తూ చర్యలు తీసుకోవాడాంలో హుటాహుటిన ఆనల్ల రాయి క్వారీ ప్రాంతాన్ని పరిశీలించి అనుమతులకు హద్దు దాటి తవ్వకాలు జరిపినట్లు గుర్తించి వెంటనే నల్ల రాయి క్వారీ బ్లాస్టింగ్ నిలిపేసెంత వరకు వచ్చింది. అంతే కాదు వాహనాల సైతం పోలీస్ స్టేషన్లో తరలించి అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి పాఠకులకు తెలిసిందే. కాగా ఇప్పుడు ఇదే నల్ల రాయి క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ పై తప్పులు తడక ఉన్నట్లు, ప్రజలకు, పశువులకు అక్కడ రక్షణ లేదని, కనీసం నీటితో నిండి పోయినా గోతులు కూడా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చుట్టూరా కంచి కూడా వేయకపోవడంతో ఇదివరకు ఒక పశువు అక్కడ పడి మృత్యువాత పడింది. బయటికి రాని సంఘటనలు ఎన్నో.? ఇలా క్వారీ లో జరుగుతున్న అవకతవకలపై వార్తలు వ్రాస్తూ పోతుంటే అనేక అంశాలు వెలుగులోకి వస్తుంది అందులో క్వారీ ఒకటే గాని యజమానులు పేర్లు రెండు, అంతేకాదు మరొకరికి అయితే ఈ క్వారీ తన పేరిటా ఉన్న విషయం కూడా



తెలియదు.వార్త కథనాల్లో వారి పేరు రా బట్టి అతనికి తెలిసింది.. అప్పుడు వరకు వారికి ఏ పాపం తెలియదని, నాకు ఆ క్వారీకి ఎటువంటి సంబంధం లేదని, నాకు ఏ పాపం తెలియదని, గతంలో నా చేత ట్రైకర్ ద్వారా బొలోరా వాహనం సబ్సిడీ ద్వారా అడిగి ఇస్తామని చెప్పి సంతకలు చేయించారని, అంతవరకే నాకు తెలుసనీ ఒక బాధిత నిర్వాహకుడు విలేకర్ల ముందు లబో దిబో మంటూ ఆవేదన వ్యక్తం చేసినా పరిస్థితి నెలకొంది. అంటే ఆ క్వారీ ఎంత జిమికులతో నడుస్తుందో దీని బట్టి అర్థం చేసుకోవాలి. అలాగే ప్రభుత్వనికి ఎంత గండి కొడుతున్నారో మనకు అర్థం అవుతుంది.తవ్వే కొద్ది ఇంక ఎన్ని ఆక్రమణలు ఉన్నాయో చూడాల్సి ఉంది. పత్రికల్లో వార్తలు వస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడంపై అనేక అనుమానాలు

తావిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ నల్లరాయి క్వారీ అనుమతులు ఎవరి పేరు పై ఉన్నాయి వారికి ఎంత ఆస్తి కలిగి ఉంది ఆ వ్యక్తి నల్లరాయి క్వారీ నిర్వహించుకోవడానికి అర్హుడా కాదా అని నిగ్గు తేల్చవలసిన పరిస్థితి లేకపోలేదు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపడతారో...?లేకపోతే మైనింగ్ మాఫియా ఇచ్చేటటువంటి కాసులకు కక్కుర్తి పడి వదిలేస్తారో..? వేచి చూడాల్సిందే మరి.

# ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి

**- నేడు ముఖ్యమంత్రి సభను జయప్రదం చెయ్యాలి.**
**- టీ డీ పీ సీనియర్ నాయకులు రాచమళ్ళ.**

(గాయత్రి వార్తలు): నేడు పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో జరుగు పార్క్ ప్రారంభం విజయవంతం కావాలని టీ డీ పీ సీనియర్ నాయకులు రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుచున్నారు అని అన్నారు. లింగన్నపాలెం సూక్ష్మ పరిశ్రమ ఫ్యాక్టరీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం అనేది డాక్టర్ ఉగ్రా



చేయు సంకల్పం ముఖ్య కారణమన్నారు. గతంలో జియో ప్లాంట్ నిర్మాణానికి డాక్టర్ ఉగ్రా చేయు సేవలు అమూల్యమైనవిగా చెప్పవచ్చునన్నారు. కనిగిరి పట్టణ కార్యకర్తలందరు తరలి వచ్చి సభను జయప్రదంచేయాలన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కేడబ్ల్యూఏ**



(గాయత్రి వార్తలు): కందుకూరులో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కందుకూరు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యుఏ) యూనియన్ నాయకులు కందుకూరు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యూఏ) యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరులో జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తారని పలుసార్లు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారు తెలిపారు. కందుకూరులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమం తో పాటు అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వారికి నివేశన స్థలాలు మంజూరు చేసి గృహాలను నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కేజేడబ్ల్యుఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్ పేరు రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె కృష్ణ, కోశాధికారి చక్కా కేశవరావు, సభ్యులు ప్రభాకర్, ఎన్.కృష్ణ బాబు, శ్రీకాంత్, మాధవరావు ఉన్నారు.


# ముఖ్యమంత్రి బహిరంగ సభను జయప్రదం చేయండి.

**- డీలర్ ఓబులరెడ్డి.**



(గాయత్రి వార్తలు): పీసీపల్లి మండలంలోని లింగన్న పాలెంకు విచ్చేయు చున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభను విజయవంతం చేయాలని చీర్లదిన్నె డీలర్ కొప్పర్తి ఓబులరెడ్డి ఒక ప్రకటనలో తెలుగు దేశం పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు. టీ డి పీ నాయకులు డీలర్ ఓబులరెడ్డి తెలియ జేయుచూ నేడు మంగళవారం రోజున జరుగుచున్న చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల పార్క్ ప్రారంబించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చు చున్నారన్నారు. ఈ వెనుకబడిన ప్రాంత మును అభివృద్ధి చేయు దిశగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కంకణం కట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సూక్ష్మ పరిశ్రమల ద్వారా ఎంతోమందికి ఉద్యోగాలు లభించే విధంగా డాక్టర్ ముక్కు ఉగ్రా సహాయ సహకారంలు అందజేయు చున్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఉగ్రా పనిచేయు చున్నారు. గతంలో ఎంతోమంది శాసనసభ్యులు ఐదు సంవత్సరాలు పనిచేసినారు. కానీ ఇలాంటి పరిశ్రమలు గురించి అనుకున్న దిక్కు లేకుండా పోయిందన్నారు. ఈ యొక్క ముఖ్యమంత్రి సభకు చీర్లదిన్నె గ్రామ పంచాయతి ప్రజలందరు తరలి రావాలని డీలర్ కొప్పర్తి ఓబులురెడ్డి కోరుచున్నారు.

# శివాలయాన్ని సందర్శించిన ఎండోమెంట్స్ ఏ.సి.



(గాయత్రి వార్తలు): చోడవరం స్వయంభు శివాలయాన్ని ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. దేవాలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఏసీ కు ఘనస్వాగతం తెలిపారు. స్వయంభు గౌరీశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆలయ విశిష్టతను గూర్చి ఏసీ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండోమెంట్స్ ఏ.సి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్తీక మాసం పర్వదినాలు వరుసగా వస్తుండడంతో దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దేవాలయాలు పరిరక్షణకు, భక్తుల సౌకర్యం కోసం ఆయా కమిటీలు, ఈవోలు తగిన జాగ్రత్తలు. పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో దేవాలయాలు కిటకిటలాడుతున్నాయనిభక్తుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులు దేవాలయ కమిటీ వారికి తెలిపారు. అనంతరం సబ్బవరం మండలం లింగాల తిరుగుడు, మాడుగుల స్వయంభు శివాలయాలను సందర్శిస్తామని తెలియజేశారు. ఏసీ తో పాటు స్థానిక ఎండోమెంట్స్ ఈవో ఎస్. వి.వి. సత్యనారాయణ మూర్తి దేవాదాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.